నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

గురువారం 16 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 16, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES



## అభివృద్ధే నా ఆశయం

వేములవాడ నియోజకవర్గ అభివృద్ధే నా ఆశయం. ప్రజలకు సేవ చేయడమే నా ప్రథమ కర్తవ్యం. కాంగ్రెస్ ఈ రాష్ట్రాన్ని 60 ఏండ్లు పాలించి ఏం చేసింది. గోస పెట్టింది. ఇప్పుడు మళ్లీ అలాంటి కష్టాలను కొని తెచ్చుకుందామా..? మీరే ఒకసారి ఆలోచించండి. కాంగ్రెస్, బీజేపీలు అభివృద్ధి నిరోధకులు. వాళ్లు చేయరు. ఇంకొకరిని చేయనివ్వరు. నేనొక్కటే చెబుతున్నా. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో వచ్చిన నాకు మద్దతు ఇవ్వండి. ఈ ప్రాంతాన్ని అన్నిరంగాల్లో తీరిదిద్దుతా. ప్రజలకు అండగా ఉంటా. కథలాపూర్ సూరమ్మ చెరువు రిజర్వాయర్‌తో పాటు, మన్నెగూడెం మండలం, బీమారం జూనియర్ కాలేజీ, ఇంటర్నరల్ రోడ్లను మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటా.

**-చల్మెడ లక్ష్మీనర్సింహారావు, వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి**

## రామన్నకు నీరాజనం

వేములవాడ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ ప్రచారానికి బ్రహ్మరథం

మధ్యపేజీలో..



కథలాపూర్‌లో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి కేటీఆర్

### సిరిసిల్లను అభివృద్ధి చేసినట్లే చేస్తా

# వేములవాడను దత్తత తీసుకుంటా

- సూరమ్మ చెరువును రెండేండ్లలో పూర్తి చేస్తా
- మన్నెగూడెంను మండలంగా మార్చుతాం
- భీమారానికి జూనియర్ కళాశాల మంజూరు చేస్తా
- చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించండి
- కాంగ్రెస్ దరిద్రానికి నేస్తం.. నమ్మితే ప్రతి రోజూ జాగారమే
- సెంటిమెంట్ మాటలకు ఆగం కావద్దు
- ఎన్నికలు వ్యక్తుల మధ్య కాదు పార్టీల మధ్య
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రజా ఆశీర్వాద సభలు, రోడ్‌షోలు

.. 2లో

'ఇవి మన తలరాతను మార్చే ఎన్నికలు. ప్రజలు జాగురుకతతో ఉండాలి. ఆడబిడ్డ పెండ్లి విషయంలో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంత క్షుణ్ణంగా ఆలోచించి ప్రయోజకుడైన వ్యక్తికి ఇస్తామో..? ఆ రకంగా నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కాకిరిబీకిరి మాటలతో మరోసారి మభ్యపెట్టేందుకు వస్తున్నరు. నమ్మితే మోసమైతది. బాగా ఆలోచించి మేలు చేసే బీఆర్ఎస్, కేసీఆర్ ప్రభుత్వానికి మద్దతు పలకాలి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా బుధవారం ఆయన నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేశారు. కథలాపూర్, చందుర్తిలో ప్రజా ఆశీర్వాద సభలు, రుద్రంగి, కోనరావుపేట, వేములవాడలో రోడ్‌షోల్లో పాల్గొని మాట్లాడారు. వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థిగా సౌమ్యుడు, పట్టుదల కలిగిన మంచివ్యక్తి చల్మెడ లక్ష్మీనర్సింహారావును కేసీఆర్ ఎంపిక చేశారని చెప్పారు. ఆయనను భారీ మెజార్టీతో గెలిపిస్తే వేములవాడ నియోజకవర్గాన్ని తాను దత్తత తీసుకొని, సిరిసిల్ల నియోజకవర్గంలా అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. సూరమ్మ చెరువును రెండేండ్లలో పూర్తి చేస్తానని, మన్నెగూడెంను మండలంగా మార్చుతామని, భీమారానికి జూనియర్ కళాశాల మంజూరు చేస్తామని వరాల జల్లు కురిపించారు.

**- జగిత్యాల, నవంబర్ 15(నమస్తే తెలంగాణ)/వేములవాడ/ కథలాపూర్**

### చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించండి

గతంలో ఈ ప్రాంతం కరువుతో తండ్లాడింది. నెర్రలు వారిన భూములతో దర్శనమిచ్చేది. ఎంతో మంది రైతులు వలస వెళ్లిన రోజులున్నయి. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ పాలనలో సాగునీటి గోసను తీర్చినం. నిరంతరం కరెంట్‌ను ఇస్తున్నం. భూములను సస్యశ్యామలం చేసినం. అరవై ఏండ్లలో జరుగని అభివృద్ధిని తొమ్మిదిన్నర ఏండ్లలోనే చేసి చూపినం. ఇదంతా మీ కండ్ల ముందే ఉన్నది. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ఈ ప్రాంత బిడ్డగా మీ ముందుకు వస్తున్న చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించండి. నవంబర్ 30న కారు గుర్తుకు ఓటేయండి.

**- మంత్రి కేటీఆర్**



మెట్‌పల్లి రూరల్ : ఆత్మకూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు విజయ తిలకం దిద్దుతున్న మహిళ

## 65 ఏండ్లలో జరుగని అభివృద్ధి తొమ్మిదేండ్లలోనే చేసినం

- గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదు
- స్వరాష్ట్రంలోనే అభివృద్ధి, సంక్షేమం
- దేశంలో బీడీ పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- మెట్‌పల్లి మండలంలో ప్రచారం

..10లో

## కాంగ్రెస్ వస్తే పథకాలుండవు



- అన్నింటినీ ఆపుతది.. ఆగం చేస్తది
- కరెంట్ కష్టాలు అధికమైతయి.. మోటర్లు కాలిపోతయి
- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎం సంజయ్‌కుమార్
- సారంగాపూర్ మండలంలో ప్రచారం

..10లో

సారంగాపూర్ : లక్ష్మీదేవిపల్లిలో చిన్నారిని ఎత్తుకుని విజయ సంకేతం చూపిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్